స స స ని ని ని ప స స ని ని ని
ప స స ద ద ద మ మ మ గ గ గ
రి రి రి స స స
సంగీతం పొంగింది సంసారం తొంగుంది
అత్తకంటె బాగుంది మావ మొదటి బోగంది. ”

.... .... .... .... ....

## మగాడే చూశాడనడమేమిటి ?

కథ వ్రాయకుండా కథకు పేరెట్టడం ఆ పేరెట్టిన వాక్యం మిక్కిలి విసురుగా యుండడంచూస్తే దానికి పూర్వమేదో సంగతి జరిగివుండాలి. ఆ విసురంతటితో ఆగకుండా ఇంకా ఏదో కసరులోకి మాటివుండాలి.

మనకు మన పూర్వజన్మంలో జరిగిన సంగతులు ఏమాత్రం జ్ఞాపకమో ఆ మాత్రమే జ్ఞాపకం, ఈ జన్మలో జరిగినప్పటికి కొన్నిసంగతులు కాంతారావుకు, కాని తరువాతి కసరు మాత్రం కాంతారావుని దారిపొడుగుతా విడిచిపెట్టలే. “ ఆడవాళ్ళకుమాత్రం కళ్లులేవు ? వాళ్ళకుమాత్రం చూపులు లేవు ? వాళ్ళకుమాత్రం సహజంగా కొత్తో వింతగాచూడాలని వుండదూ? వాళ్ళకుమాత్రం ఆశ్చర్యభావం యనే యొకానొక భావంలేదూ ? వాళ్ళకుమాత్రం తెలిసికొందాం ఎవరా ఏమా అనే యొకానొక మహదాశయం ఎదకూపంలోంచి పైకుబికిరాదూ ? ” యని అట్టహాసంగా వీధంట నడుస్తూనే తోడి విద్యార్థితో హుషారీగా అనేస్తున్నాడు.

తోడివిద్యార్థి అదో గమ్మత్తుమనిషి. అతడంటాడు "మగాడు చూసినప్పుడు చూశాడూఅంటే వానికంత కార్పణ్యం అనవసరం. ఎదరవాళ్లు చెడ్డపనిచేస్తే మనమూ చెయ్యాలా ? కాని ఒక్కొక్కప్పుడు మగాడూచూడడు. ఆడదీచూడదు. ఇద్దఱూచూడకుండా అంత చూసుకోకుండా మీదపడతావేం ? నీకేంవచ్చింది పొయ్యికాలం" యంటే అంత చూసుకోకుండా మీదపడతావేం ? నీకేంవచ్చింది పొయ్యికాలం" యనేటప్పటికి చూపులుమాట ఏమిటంటావు ?" అన్నాడు.

కాంతారావు ఆపాళంగా బ్రహ్మాండమైన దివ్యజ్యోతి ఏదో తన కళ్ళమ్మట పళ్ళమ్మటకూడా వెల్లివిరిసినట్టు పాఱ చూచి పక్కననవ్వి "ఏలాతిప్పి తీసుకువచ్చినా Sex అనేది ఒకటివుందిచూడు. అది ఇప్పుడు పాతకొత్త Complexity ల్లో పడిపోయి అయ్యా అంటే "అమ్మా !" "పొయ్యికాలం" అంటే "పొయ్యికాలం" ఇలా మాటకు మాట తెగుల్లా విజృంభించేస్తూవుంది. కొంచెం Politeness ఉన్నవాళ్లు అయితే ఎప్పుడూ ఆడదీ మగాడూ "నీ పొయ్యికాలం" నీ పొయ్యికాలం" యని వాదులాడుకోరు" అన్నాడు కాంతారావు.

"ఇద్దరూ అందమైనవాళ్లై వయస్సులోవుండి ఉంటే Polite గానే ఉంటార్రా ? ఎప్పుడూను" అన్నాడు తోడివిద్యార్థి. "ఏదో స్వానుభవం నాకేసి పారేస్తున్నావు" అన్నాడు కాంతారావు. తోడివిద్యార్థి యదోవిలాసవాలా అంటాడూ "కాంతారావు! నీమాట కాదనడమెందుకు City లో స్వానుభవానికి Chances అపరిమితం అందులోనూ Crooked lanes అమ్మట Crooked minds వాళ్ళు పోతూవుంటే గోడపక్కనే చటక్కున మలుపు

తిరుగుతూ ఉంటారు. ఆ మలుపుకాడే తటస్థిస్తుంది తెలీకుండా ఓ మహిళ. ఏమిటిచేస్తాడు ? " Please excuse మీ " అనాలిసి వస్తుందిచూడు ! " అన్నాడు.

" రైతో ! నా Point నీవు Catch చేసినావు అన్నమాటే." అన్నాడు కాంతారావు. " కాని నీ చూపులు నాకురావురా ? కాంతారావు ! నీవు ప్రతీ ఆడదానికేసి అదేచూపు అదేయిది. It's detrimental to society. It's poison to yourself " ఏమనుకున్నావో " అన్నాడు తోడిస్నేహితుడు. " How ? as others see we see " అన్నాడు కాంతారావు. " There must be some sort of a brake " అన్నాడు స్నేహితుడు.

" లేదుమతీ ? భగవంతుడు ఇచ్చిన రెప్పపాట్లు ఏమిటను కొంటున్నావు. అవే Brakes. " అన్నాడు కాంతారావు. " కాని నీ చూపులకా Brakeలు ఉన్నట్టు కూడా లేదు " అన్నాడు స్నేహితుడు. " అయితే నేను దేవలోకపువాణ్ణి అన్నమాటే నీ యూహలో " అన్నాడు కాంతారావు ! " దేవతలేం ? మనుష్యులకంటె మహాఎక్కువ యనుకుంటున్నావా ? " అన్నాడు తోడివిద్యార్థి. " నా యూహలో వాళ్లు ఈ విధంగా ఎక్కువవాళ్ళు యని అనుకుంటున్నాను. వాళ్లు ఊరికే ఎడతెగ కుండా చూస్తువుంటే వాళ్ళను రంభ ఊర్వశి ఇత్యాదులువున్నారే వాళ్ళు ఊరికే ఎడతెగకుండా చూస్తువుంటారు. అని యనుకుం టాను. ఆ ఎడతెగకుండా Opposite Sex చేత చూడబడ్డం అనేది దేవాంశసంభూతులకే గాని మానవులకు లేదుచూడు. " అన్నాడు కాంతారావు.

" కాని వాళ్లుచావరు, మనం చచ్చిపోతాం " అన్నాడు స్నేహితుడు. " మనం చచ్చిపోవడమేమిటి మనం అలా అంద

మైనవాళ్ళచేత అంటే రంభ, ఊర్వశి, ఇత్యాదులుచేత అనగా అటువంటి వాళ్ళచేత ఎడతెగకుండా చూడబడితిమా Murder" అన్నాడు కాంతారావు.

తోడివిద్యార్థి అన్నాడు. "నీవు Murder అంటే జ్ఞాపకం వచ్చింది. Behind every murder there will be a woman." కాంతారావు "Amend! before every murder! అలా చూస్తూ ఉంటుంది. ఇలా చస్తూ ఉంటాను. మగాడేచూశాడనడమేమిటి?" అని పూర్వపు సంగతి స్ఫురణకువచ్చి అగ్గి అయిపొయ్యేడు. మనకెందు కావెధవగొడవ.

.... .... .... .... ....

# 'రొమాన్సు' పెళ్లి!

మెడికల్‌కాలేజీ చమక్. టిప్‌టోగా యువకులు యువతులుకూడి కళాశాలా విద్యాభ్యాసం చేయడం, ఎక్సుఛేంజి ఆఫ్ వ్యూస్ వ్యూయింగ్స్,—అందులో ఎప్పుడైనా ఓ సాయంకాలం ఓపడుచు ఓ యీడూ జోడూ సహాధ్యాయుణ్ణి టీకి తనగదికి పిలవడం, లేకపోతే ఏక్సిడెంటల్‌గా షాపింగు ఆ సందర్భంలో "హల్లో" యని రికగ్నైజు చేసుకొంటూ తమకు తెలియకుండా యెవరి గదిలోకో వాకరిగదిలోకి చేరుకోవడం,—

అట్టిమాదిరి చనువూ మనువూ కలిసివచ్చే సమాగమం గలవారై ఓముని మాపువేళ ఎలెక్ట్రిక్ దీపాలముందు, చిన్న మేజాబల్లమీద స్టైతస్కోపులు రెండుపడి మొత్తలుకొట్టుకొంటూ వుంటే గమనించకుండా, వసారాషెడ్డులో రెండు పేపకుర్చీల